చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
తేదీ : 03.12.2016

Rc. No. 244/R & T/Rect.1/2016-11

## పత్రికా ప్రకటన

పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్‌లో యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్) 25 పోస్టులు, యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయివర్స్) 134 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 247/R & T/Rect.2/2016 తేదీ 13.09.2016న జారీ చేయడం జరిగింది. ఈ పోస్టులకు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు, సర్టిఫికేట్ల వెరిఫికేషను మంగళగిరిలోని ఏపియస్‌పి 6వ బెటాలియన్‌లో 07.11.2016 నుంచి 01.12.2016 వరకు జరిగింది.

2. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు, సర్టిఫికేట్ల వెరిఫికేషనులో క్వాలిఫై అయిన అభ్యర్థులు ట్రేడ్ టెస్టు, డ్రయివింగ్ టెస్టులకు హాజరుకావలసి ఉంది.

3. ట్రేడ్ టెస్టు, డ్రయివింగ్ టెస్టులు యస్ఏఆర్. సిపిఎల్, అంబర్‌పేట, హైదరాబాదులో 13.12.2016 నుంచి నిర్వహించడం జరుగుతుంది.

4. వెబ్‌సైటు నుంచి ఆన్‌లైన్ ఫారమును అభ్యర్థులు డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆ ఫారమును నింపాలి. విద్యార్హతలు, నివాస వివరాలను అందులో రాయాలి. స్థానికతను ధృవీకరించడానికి అందులో 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎక్కడ చదివారో తెలియజేయాలి. పూర్తిగా నింపిన ఫారము, ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒరిజినల్ సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలు (స్థానికతను ధృవీకరించడానికి) తీసుకుని ట్రేడ్ టెస్టు, డ్రయివింగ్ టెస్టులకు హాజరుకావాలి. పూర్తి చేసిన ఫారముతో పాటు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు కోసం హాల్‌టిక్కట్లు కాపీ, డ్రయివింగ్ టెస్టు, ట్రేడ్ టెస్టు కోసం జారీ చేసిన హాల్ టిక్కట్టు, ఆధార్ కార్డు లేదా మరో గుర్తింపు కార్డు, ఒరిజినల్ డ్రయివింగ్ లైసెన్సు తప్పనిసరిగా తీసుకుని రావాలి.

5. ట్రేడ్ టెస్టు, డ్రయివింగ్ టెస్టులకు కాల్ లెటరు వెబ్ సైట్ recruitment.appolice.gov.in నుంచి లేదా www.appolice.gov.in 05.12.2016 తేదీ తర్వాతి నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్